Reg. No. 757.

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 13 | 1921 సం॥ జూన్. | సంచిక 6

విషయములు

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు. రు 10 0 0 చందాదారులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati-Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామభూ- బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము. నగు

పోషకులు.

1 రామసింగుగారు, నెల్లుట్ల పాపురపు సంస్థానము మేనేజరు, నెల్లుట్ల.
2 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
3 కోతా సూర్యనారాయణరావుగారు, మర్చెంటు, బెజవాడ.
4 జాగర్లమూడి కుప్పుస్వామి నాయుడుగారు, కారంచేడు.
5 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
6 రంగావఝ్ఝుల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.
7 గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు.
8 కంచుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉప్లాం.

సహాయులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 చింతలపాటి యజ్ఞయ్యగారు, మర్చెంటు, బెజవాడ.
3 జూలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
4 తమ్మన రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బందరు.
5 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్లూరు సివారు.
6 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజంపాడు.
7 నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.
8 వావిళ్ల వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.
9 పంచాయతి సంఘమువారు, పిడుగురాళ్ల.
10 ఏలేశ్వరం వెంకటరత్నంగారు, మర్చెంటు, బెజవాడ.
11 ఎనమండ్ర లక్ష్మీనరసింహంగారు, మర్చెంటు, బెజవాడ
12 పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.
13 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
14 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
15 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.
16 రాచకొండ వెంకటరామయ్యగారు, మర్చెంటు, వినుకొండ.
17 మెదకు కిషన్‌రావు దేశముఖుగారు, గల్లబల్లి.
18 రావిప్రోలు రామానుజదీక్షితులుగారు, [illegible]రుమూరు.
19 గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబుయిన్‌స్పెక్టరు, తాడేపల్లి
20 నారపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తమ్మవరం.
21 దేమె రాజారాంబొవగారు ఇనాందారు, దోనకొండ.

అభినవసరస్వతి

సంపుటము ౧౩ | బెజవాడ. దుర్మతి సం॥ జ్యేష్ఠమాసము. | సంచిక ౬.

స్థూల సూక్ష్మములు

కొందరీరీతిగా నాక్షేపించుచున్నారు— "అసత్యమైనది సత్యము నెట్లు ప్రకాశింపఁజేయఁగలదు? పరమాత్మకంటె భిన్నమైన విగ్రహము పరమాత్మ నెట్లు తెలుపఁగలదు?" మిథ్యయైన పదార్థము కూడ సత్యమైన పదార్థమును వెల్లడింపఁగలదని వీరికి **సమాధానము.** శ్రీశంకరాచార్యులు బ్రహ్మసూత్రభాష్యమున:—

"కథం త్వసత్యాత్ వేదాంతవాక్యాత్ సత్యస్య బ్రహ్మాత్మత్వస్య ప్రతిపత్తి రుపపద్యేత?" (అసత్యమైన వేదాంతవాక్యముచేత సత్యమైన బ్రహ్మాత్మత్వముయొక్క జ్ఞానమెట్లు సంభవింపఁగలదు?" అను శంకను ప్రారంభించి దానికి సమాధానముగా "తథా అకారాది సత్యాక్షర ప్రతిపత్తిర్దృష్టా రేఖానృతాక్షర ప్రతిపత్తేః" (రేఖారూపములు మిథ్యాభూతములైన వర్ణములవలన నకారాది సత్యాక్షరజ్ఞానము కూడఁ బుట్టుచున్నది) అని నుడివియున్నారు. ఇట్టి జ్ఞానము భ్రమ కాఁజాలదు. వీరలను శ్రీవాచస్పతి మిశ్రులు భామతియను గ్రంథరాజమున నిట్లు వాక్రుచ్చుచున్నారు— "లౌకికాః నాగ ఇతి వా నగ ఇతి వా పదాత్ కుంజరం వా తరుం వా ప్రతిపద్యమానాః భవన్తి భ్రాన్తాః" (నాగమను పదమువలన గజమును నగమను దానివలన వృక్షమును గ్రహించు లౌకికులు పిచ్చివారు కారు) రేఖాభేదములు స్వరభేదములను గల్పించి యర్థభేదములను స్ఫురింపఁజేయుచున్నవి. రేఖలే స్వరములు కావుగదా. పరమార్థ సత్యములు గాని వస్తువులవలన సత్యములైన వస్తువులజ్ఞానము నుదయింపఁగలదు. వేదములు ద్వైతప్రపంచమునందంతర్భూతములగుటచే నపారమార్థిక

ములైనను పారమార్థికమైన బ్రహ్మమును బ్రకటింపఁగలవు. వేదములు మిథ్యయైనంత మాత్రమునఁ దత్ప్రతిపాదితమైన విషయము కూడ మిథ్యకానక్కఱలేదు.

మఱియు, స్వప్నానుభవము వాస్తవముకాదు. అట్లయినను కొన్ని స్వప్నములు రాఁబోవు విషయములను సూచించుచున్నవి; కొన్ని జరిగిన కార్యములను దెలుపుచున్నవి: ఒకఁడు చనిపోయినట్లు రాత్రి స్వప్నమునఁ గన్నను; ఆ ప్రకారమే వాఁడు మరణించెనను వార్త చేరుటగలదు. స్వప్నదృష్టములయిన జంతువులుకొన్ని, నిజమైనవి కాకపోయినను, సంభవింపఁగల నష్టమును సూచించునని స్వప్న శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

మఱియు, బిందువు (Point) అనఁగా నేమి? సుద్దముక్కతో నల్లని బల్లపైని వ్రాయఁబడిన బొట్టు బిందువు కాఁగలదా? బిందువునకు భాగములుగాని పరిమాణముగాని లేదని గణితశాస్త్రజ్ఞు లనుచున్నారు. బొట్టునకన్ననో రెండును గలవు. కావున నది బిందువు కానేరదు. కాకపోయినను నయ్యది బిందువును వ్యక్తముచేయఁగలదు. బిందువులవలన గీత లేర్పడుచున్నవి. సుద్దతో వ్రాయఁబడిన బిందువులు నిజమైనవి కావు కాఁబట్టి సుద్దతో వ్రాయఁబడిన గీతలు నట్టివే యగుచున్నవి. గీతలు కలిసి చతుర్భుజాదులగుచున్నవి. సుద్దవలనఁ గలిగిన గీత లబద్ధములుగావున సుద్దతోఁ జిత్రింపఁబడిన చతుర్భుజాద్యాకృతులును నబద్ధములగుచున్నవి. కాని వీనినన్నిటిని మీరు పరిత్యజింపఁగలరా? విగ్రహములను మాత్రము పరిత్యజింపనేల? బిందువునకుఁ బరిమాణముగాని రూపముగాని లేకపోయినను నయ్యది బొట్టుచేత సూచింపఁబడఁగలదు. అటులనే బ్రహ్మమునకు రూపాదులు లేకపోయినను నది ప్రతిమచేత నిర్దేశింపఁదగి యున్నది. విగ్రహమే భగవంతుఁడు కాకపోవుఁగాక; భగవత్సాక్షాత్కారమునకు విగ్రహము సాధనమగుచున్నది.

అంతియకాదు మిథ్యయైనవస్తువు సత్యమైనఫలంబు నొసంగఁజాలదనుట తప్పు, వలయున, భ్రమవలనఁ బ్రాణములువిడిచినవారనేకు

మునఁ బ్రాణవాయువులు సంచారముచేయుచున్నంతకాలములో జంకి వ్రాయువాఁడను గానని విన్నవించుకొనుచున్నవాఁడను.

శివపురపు వీరభద్రపాకయాజి.

బ్రహ్మశ్రీ శివపురపు వీరభద్రపాకయాజిగారికి,
శ్రుతిధర్మసంజీవినీ పత్రికాసంపాదకులు,
గవర్నరుపేట, బెజవాడ.

శ్రీ !

తాము ది 10-5-1921 తేదిన వ్రాయించిన యుత్తరము చేరి సంగతులు తెలిసికొంటిని. నన్ను స్వధర్మాభిమానుఁడనియును మీ క్షేమమును గోరి లోపములను దెలియఁబఱచినందులకు మీకృతజ్ఞతకుఁ బాత్రుఁడనైతిననియును వ్రాయుటకంటె నాసలహా నంగీకరించి యుండిన నాసానుభూతి బలపడియుండును.

శ్రీ మహాత్మగాంధికి సన్మానములిచ్చు గౌరవాగౌరవములు మన గౌరవాగౌరవములను స్థిరపఱచుటకుమాత్రమే యుపయోగించు ననియును నామహానుభావుఁడు వీనికివిలక్షణుఁడై వెలుఁగుచున్నాఁడనునదియును బ్రత్యక్షప్రమాణము. జీవుల సంఘకర్మములచే యుగధర్మములును వానిచేఁ బ్రభువులును వారిననుసరించి ప్రజలును బ్రవర్తింపుదురను విషయమును నెల్లపుడును మఱవఁదగినది కాదు.

ఆయాకాలములయందు ధర్మములు దేశకాలపాత్రముల ననుసరించి నడుచుచుండునను విషయమును నట్టిదే. ఆతఁడు మహాత్ముఁడననేల. ఈశ్వరావతారమగుటచేతనే ప్రభుత్వవిధానము మార్పు చేందినఁగాని ధర్మసంస్థాపనకు వీలు లేదని యందులకుఁబూని కాలము ననుసరించి యతనికి సహజమగు ప్రయత్నములను జేయుచున్నాఁడు. అందుకుఁ బీఠాధిపతులు మతగురువులు మున్నగువా రందఱుఁ దోడ్పడి స్వధర్మములను నెఱవేర్చుచున్నారు.

ఇట్టితఱిఁ గూడ వా రస్పృశ్యతను సభలకుమాత్రమే వర్తింపఁ జేసియున్నారు. అయ్యది వారియుద్యమతత్త్వము ననుసరించి యొక

తీర్మానరూపమునఁ బెట్టి కొందఱు సానుభూతికిఁ బాత్రులైరే కాని [illegible]
యిక్కాలమున నెవ్వరైన దాని నిరోధించినఁ బ్రయోజనముండునా?
"ఈయస్పృశ్యత యంతర్జాతీయవివాహములకుఁగాని భోజనపానాదుల
కుఁగాని యడ్డుపెట్టఁగూడదని మహాత్ముఁడెలుగెత్తిచాటుచున్నాఁడు

... ...

ఈస్థితిగతులను బట్టి ప్రస్తుతము గృహకల్లోలమనుపించున
దగు నస్మదాదులసంశయములు వారికి గోచరముగానట్లు గ్రహిం
హాస్యాస్పదమగును. ఇయ్యది గృహకల్లోలము పోనిండు. కుల
ముల కేహానియు లేకుండ ముందు చూచుకొనినపిమ్మటఁగదా లోక
కలహములు నివారణకొఱకుఁ బ్రయత్నింపుట? అట్లు చేయఁగూడదా?
"లోకవినాశనమునకై బయలుదేరిన క్షత్రియపీఠాధిపతులకును బోధ
కులకును నాకంఠనాళమునఁ బ్రాణవాయువులు సంచారము చేయు
చున్నంతకాలములో జంకి వెనుకాడను గానని విన్నవించుకొను
చున్నా"నని వ్రాసినవారు మతాచారధర్మములను నిలువఁబెట్టు
టకై తమ ప్రాణవాయువులున్నంతకాలము తాము జంకక యెవ్వని
తోనైనను జర్చింతురనికదా దీనిబట్టి నేను దెలిసికొనవలయును
అట్లగుచోఁ బ్రజలధర్మవర్తనులై సన్మార్గమున నుండు శాసించు ధర్మ
స్థాపనచేయుటయెడల నావేశము ప్రభువులకుఁ జెందునకదా. మీరు
మహాత్మునకు వ్రాసిన యుత్తరములో నుదహరించిన ధర్మశాస్త్ర
ములు ఘోషించుచున్నవి. తమప్రాణములున్నంతకాలము నధర్మ
ములను సహించనిది నిజమగునెడలఁ బ్రభుత్వమువారితో దీనినిగు
ఱించి యెపుడయినఁ జర్చించితిరా? లేనిచోఁ గారణమేమి? మీరా
డి 15-3-1921 సంచికలో "యస్పృశ్యతామండన" మనుదానిలో నిప్పటి
యాంగ్లేయప్రభువులు మతధర్మములను శాసించి నిలువఁ
బెట్టుటకుమా ఉపేక్షకులమై యుండుదుమని చెప్పిరనుటయేగాక
కొందఱిని మతభ్రష్టులను జేయుచున్నట్లుకూడ మీ
రు వ్రాసియున్నారు. ఇందులకుఁ దామేమయినను

చియుంటిరా యని మయినం బ్రశ్నించవలసివచ్చినది. అయితే మీరు వ్రాసినదానికి జబాబుగా నీవిషయమును వ్రాయవలసివచ్చిన దేశాని ప్రభుత్వమువారితోం జర్చించుట కవకాశమన్నదాదులకుం గలుగదనియును మీవాద సౌకర్యముకొఱకుమాత్రమే మీరట్లు వ్రాసియుంటిరనియును గ్రహించుట సులభము. వ్యక్తులగౌరవములవిషయమునకుం జేరియుండుటచే నందుకుంగూడ నేను జబాబు వ్రాయవలసి వచ్చినది.

మీపత్రిక దేశాభ్యుదయమునకుం దోడ్పడుటకుమాఱుగా నంతఃకలహముల కాస్పదమగునేమో యనువిషయముపై దృష్టి మరల్పందగును.

యనమండ్ర లక్ష్మీనరసింహము
15-5-21

ఆదిమాంధ్రులా?

మనవారలిప్పుడు పత్రికలలోనను వ్యాసములలోనను నూతనముగా రచించెడి గ్రంథములలోనను నాదిమాంధ్రులనియొకశబ్దము నుపయోగించుచున్నారు. దీని కర్త యెవరైయుండనోపుదురని విచారింపంగాం జండాలురు పంచములు మాదిగలనుశబ్దములచే మనము వ్యవహరించు తెగను వీ రాదిమాంధ్రులని వాడినట్లు కానవచ్చుచున్నది. వీరేచరిత్రాంశమును నేప్రమాణములను బట్టి యీపదము వీరికొసంగిరో తేటపడకున్నది. భరతవర్షమునంతను మను ప్రియవ్రతోత్తానపాదులు మొదలుకొని క్షత్రియులు పరిపాలించుచు వచ్చిరి. ఆసేతుశీతాచలము దేశములందంతటను గ్రామములుం బట్టణములు నుండినట్లే కానవచ్చెడిని. ఆయాస్థలములందు బలి శిబి సగర రామ ధర్మరాజాది క్షత్రియులచేతను నగస్త్య గౌతమ భరద్వాజ ఋష్యశృంగాదిమహర్షులచేతను బ్రతిష్ఠితములైనవని పురాణములందుంగూడం బేర్కొనంబడిన శివవిష్ణ్వాద్యాలయము లుత్తరదేశమునందేకాక యాంధ్రకర్ణాటకద్రవిడమహారాష్ట్రకేరళాది దక్షిణదేశములందును నూఱులకొలది సుప్ర

సిద్ధములై యున్నయవి. అట్టిదా దేశములలో నివసించుజనులు ల భాషలవాడుచు నాంధ్రులు కర్ణాటకులు ద్రావిడులని విశేషసంజ్ఞ జెందియుండుట కభ్యంతరముండదు. అనాదికాలమునుండి దేశభాషలు వాడుకలోనున్నట్లు మనుస్మృతియందుఁ బ్రమాణముగలదు. ధర్మశాస్త్రనిబంధనములందునను "ఆంధ్రకర్ణాటక మహారాష్ట్రచోళఘూర్జరాః పంచద్రావిడా స్సారస్వతాః కాన్యకుబ్జా గౌడా ఉత్కలమైథిలాఇతి పంచగౌడా" యని బ్రాహ్మణులు పదివిధములుగాఁ గలరని నిరూపింపఁబడియున్నది. దీనినిబట్టిచూడఁగా నాయాదేశములలోని ప్రజలందఱును నాదిమాంధ్రులు నాదిమకర్ణాటకులు నాదిమచోళులు నాదిమఘూర్జరులు నాదిమమహారాష్ట్రులనియే చెప్పవచ్చును. లేదా యాదిపద మవ్యావర్తకముగాన నాంధ్రులు కర్ణాటకులు ద్రవిళులు ఘూర్జరులనుటయే మంచిది. ఆయాదేశములందుఁ గల వర్ణచతుష్టయములోని స్త్రీపురుషదోషముచే నిఁకఁ గొన్ని సంకరవర్ణము లుద్భవించినట్లును వారికిఁ బ్రత్యేకనామములును బ్రత్యేకవృత్తులు నున్నట్లును ధర్మశాస్త్రములందు విధింపఁబడియున్నది. మనుస్మృతి ౧౦వ యధ్యాయము ౧౧ వ శ్లోకమైన "శూద్రా దాయోగవః క్షత్తా చండాల శ్చాధమో నృణాం, వైశ్యరాజన్యవిప్రాసుజాయంతే వర్ణసంకరా" యనునది శూద్రునివలన బ్రాహ్మణస్త్రీయందుఁ గలిగిన సంతానమునకుఁ జండాలుఁడని పేరనియు నయ్యది వర్ణములలో నధమమనియుఁ జెప్పుచున్నది. ఇట్టిచండాలు రాయాదేశములందుఁ గలరు. దేశభాషలలో వారిని వేఱువేఱుపేరులతోఁ బిలుచుచుండినను సంస్కృతభాషాభిజ్ఞు లందఱును జండాలురనియే వాడుదురు. ఇటులుండఁ జండాలు రాదిమాంధ్రు లెటులగుదురు? వారికి వృత్తులును "చండాలశ్వపచానాంతు బహిర్గ్రామాత్ప్రతిశ్రయః, అపపాత్రాశ్చ కర్తవ్యాధనమేషాం శ్వగర్దభం, వాసాంసి మృతచేలాని భిన్నభాండేషు భోజనం, కార్ష్ణాయస మలంకారః పరివ్రజ్యాచ నిత్యశః, నతై స్సమయమన్విచ్ఛే త్పురుషో ధర్మమాచరన్, వ్యవహారో మిథస్తేషాం వివాహస్సదృ

శ్వైస్వహా॥ యను మనుస్మృతి ౧౦ వయధ్యాయము ౫౦,౫౧,౫౨ శ్లోకములు చండాలురు గ్రామములకు వెలుపల నూరుగట్టుకొని యుండవలెననియుఁ గుక్కలు గాడిదలే వారికి ధనమనియు మృతుల వస్త్రములు ధార్యములనియు నుక్కుతోఁ జేసిన భూషణముల ధరింపవలెననియు భిన్నపాత్రములందు భోజనము చేయవలెననియు సజాతీయులతోఁ వివాహమాడవలెననియు బ్రాహ్మణాదుల ధర్మాచరణసమయములయందసంభాష్యులనియుఁ జెప్పుచున్నవి. మహాత్ములు సర్వభూతదయాళువులైనను నతీంద్రియజ్ఞానము గలవారలగుటచే నేవర్ణము వారిరీతినుండినఁ బరమార్థవ్యవహారములకు భంగముగలుగదో యాప్రకారముగా నుండునటుల నియమించిరి. సర్వవర్ణములందును దయగలవారగుటచేత నేయందఱకును వృత్తికల్పనమును జేసిరి. ఇప్పటికిని జండాలురు మృతులవస్త్రముల సేకరించుచు గ్రామముల వెలుపల గూడెములఁగట్టుకొని నివసించుచు గ్రామరక్షణమునకును వ్యవసాయపుఁ గృత్యములకును దోడ్పడుచుఁ దక్కినవర్ణములవారివలన నాయాలాభములం బొందుచు శాంతచిత్తులయియున్నవారు ప్రతిమనుజుఁడును గౌరవమును గోరునుగాని "సమానానా ముత్తమశ్లోకోఽ" స్మి చెప్పినవిధమునఁ దన జాతివారిలోఁ దా నగ్రగణ్యుండు కావలెనని యే కోరును. అట్లిప్పటికిని హీనవర్ణము మొదలు ఉత్తమవర్ణము పర్యంతమును బెద్దమాదిగ పెద్దచాకలి పెద్దసెట్టి సభాపతి మొదలగు పేరులతో గౌరవింపఁబడుచు శాంతచిత్తులయియే వర్తించుచున్నవారు. బ్రాహ్మణుఁడు పెద్దసెట్టి గావలెనని కాని పెద్దసెట్టి సభాపతి గావలెనని కాని యపేక్షించుట యరుదు. లేదనియే చెప్పవచ్చును. నిజ మిట్లుండ నీధర్మశాస్త్రములను నీపురాణములను ననాదిసిద్ధమగు లోకవ్యవహారమును సరకుగొనక ౭౧౦ సం॥ క్రింద మనదేశము కలదనియే గుఱుతెఱుంగని యాంగ్లేయులు వ్రాసిన కొన్నిమాటల నాధారముచేసికొని భరతఖండమంతయు మొదటఁ జండాలాక్రాంతమై యుండెననియుఁ దరువాత నార్యులువచ్చి దాని నాక్రమించి చండాలు రస్పృశ్యులని యెంచిరనియు

వారలే మొదటినుండి యేతద్దేశస్థులనియుఁ జెప్పుటకును విశ్వసించుట కును గడగుట గొప్పపొరపాటు. శాసనములందుఁగాని గ్రంథము లందుఁగాని యెచ్చటను వీరుచేసెడి వాదముల కాధారములేదు. కేవలము స్వకపోలకల్పనముచే నూహించెదరు. విరుద్ధములగు స్మృతివచనములు గనఁబడుచుండ నిరాధారమగు వీరియూహ చెల్లనేరదు. కొందఱు వేదమందుఁ జండాలపదమే లేదనియెదరు. అదియుఁ బొరపాటు. "అథ య ఇహ కపూయచరణాః కపూయాం యోనిమాపద్యంతే శ్వయోనిం వా సూకరయోనిం వా చండాలయోనిం వా" యను బృహదారణ్యకశ్రుతియందు గొప్పపాపకర్మముల నాచరించినవారు జన్మాంతరమునఁ గుక్కలై కాని పందులై కాని చండాలురై కాని పుట్టెదరని చెప్పఁబడియున్నది.

పాపకర్మవశమున నే చండాలజన్మము సంభవించును గావున వారి సంసర్గము పాపావహమగునని యెంచి బ్రాహ్మణాదులు వారిని సంఘమునకు దూరముంచిరి. జనులకు స్నానపానముల కుపయోగించెడి జలప్రవాహములోనికి మురికికాల్వ ప్రవహించుచుండఁగా జనారోగ్యము గోరువారు కాలువను ప్రవాహములోఁ జేరకుండునట్లు లేర్పాటు చేయుట లోకసిద్ధము. అటులనే యసంకీర్ణములగు బ్రాహ్మణాదివర్ణములలోఁ జేరకుండునట్లు సంకీర్ణులఁ విభజించుట ప్రాచీనుల నాగరికతకు భూషణమే కాని దూషణము గానేరదు. ఇటుల వ్రాయుటచే ధర్మశాస్త్రప్రణేతలకుఁగాని సద్ధర్మాభిమానులకుఁగాని చండాలాదులయెడ ద్వేషముగలదని యెంచఁగూడదు. వారికి జీవనోపాయము లుండఁగూడదనియు నివాసస్థలము లుండఁగూడదనియు వీరితలంపుగాదు. ఇప్పటికిని గ్రామములందు మృతములగు పశువుల చర్మములఁ బ్రతిఫలముగో రకయే పంచముల కుచితముగా నిచ్చుట యాచారసిద్ధమైయున్నది. ఈ వృత్తిచాలదా వారికి సంపూర్ణజీవనము గలుగఁజేయుటకు? బ్రాహ్మణులు జ్ఞానాధికులయ్యు జనులు నీచముగ నెంచెడి ప్రతిగ్రహమునే తమకు ముఖ్యవృత్తిగా నేర్పాటుచేసికొనిరి. లాభకారులగు వాణిజ్య

కృష్యాదులు తమకుఁ గూడదని పట్టుదలతో నిషేధించిరి. ఇట్టి ధర్మైక దృష్టిగలిగినట్టియు నతీంద్రియ ద్రష్టలగునట్టియు మహర్షులయెడ ద్వేష మారోపించి వారివచనముల నంగీకరింపక యిచ్చకువచ్చినట్లు వర్తించుచు నిచ్చకు వచ్చినట్లు వ్రాయుచు శాంతస్వభావముతో నుండెడి చండాలాదులకు రాగద్వేషాదులఁ గల్పించి సంఘమును మలినపఱచిన యెడల "సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ" యను భగవద్గీతావచనముచేఁ జెప్పఁబడినట్టి నరకమే వాటిల్లును. ఇటుల బోధించెడివారు సంఘమునకుఁగాని తమయాత్మకుఁగాని యుపకారము చేసికొనువారలని మేము తలంపము. పంచములు మనచే గౌరవింపఁబడని యెడలఁ బ్రతిసంవత్సరమును వేనవేలు క్రైస్తవాది సంఘములలోఁ జేరుచుండుటచేత మనసంఘమునకు సంఖ్యతగ్గుననియు గౌరవించి మనలోఁ జేర్చుకొనుట యుక్తమనియుఁ గొందఱు తలంతురు. అదియుఁ బొరపాటు. ఆయావర్ణములలోనుండియే సద్గతిని జెందఁదగిన పద్ధతులు చాలఁగలవు. శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్। స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥ యని శ్రీకృష్ణుఁడు చెప్పినవిధంబునఁ దన స్వధర్మము రక్షింపను గాని పరధర్మము తన కనులకు మంచిదిగాఁ గనఁబడినను దనకు విహితము కాదు. విషములోని కీటకము మఱియొకవిషములో వేసినయెడలఁ జచ్చును. నీటిలో మెదలెడి చేపను నీటినుండి వెలుపలవైచినఁ జచ్చును. మెట్టనేల నివసించెడి జంతువును నీటిలోవైచినఁ జచ్చును. ఇదియే సృష్టిస్వభావము. శాస్త్రసిద్ధము. అటులనే యైహికగౌరవమునకుఁ బాలుపడి స్వధర్మమును విడువఁదగదు ఇతరులు వీరిని మతభ్రష్టులఁ జేయుటయేకాని తమతో పాటు గౌరవింపరు. ఇది యొక్క మోసపుఁబని.

ఇట్టి మోసమునకు లోఁబడి కులక్రమాగతమైన ధర్మమును దేవతలను విడిచివైచినఁ జెడుదురని బోధించి వారివారిధర్మములలోననే నిలుపవలెను. తనపతికంటెఁ బరపురుషుఁడు సుందరుఁడని యెంచి వ్యభిచరింపఁగోరెడి యువతికిఁ బతిభక్తి యిహపరలోకసాధనమని

బోధింపవలెఁగాని పరపురుషునితో సహవాసముచేసినఁ దప్పులేదనియు
నిన్ను మాసంఘములోఁ జేర్చుకొందుమనియు బోధించుటయుక్తమా?
కనుకఁ జండాలాదులయందు దయగలిగి వారికి దగునదుపాయములు
గల్పించి యుక్తిమద్భక్తిని దేవభక్తిని బోధించి కట్టుదిట్టములలో
నుంచవలెను. కృష్యాదిజీవనులగు చండాలాదులకు విద్యగఅప్పుడు
హితసాధనము గానేరదు. విద్యకు స్వాతంత్ర్యమిచ్చు బలముగలదు
చండాలాదులకు స్వాతంత్ర్యము శాస్త్రనిషిద్ధము. వారికి సద్గతిలభించు
టకు భక్తిచాలును. కనుక నిమ్నజాత్యుద్ధరణమను పేరుతో వారికి
విద్యగఅపి శాస్త్రనిషిద్ధములగుపనులలో నధికారమిచ్చి మనసంఘము
లోఁ జేర్పయత్నించుట కలివిలాసము. పాపహేతువు. మనము ప్రపంచ
ములో నునెడుకాల మత్యల్పము. ఇట్టికాలములో యుగాంతరముల
నుండివచ్చెడి వర్ణవ్యవస్థలను ధర్మశృంఖలల నిరాటంకముగఁ ద్రెంచి
వైచి మనము చెడి యితరులఁ జెఱచుట యుక్తముగాదు. ఆదిమాంధ్ర
పద మేరీతిఁజూచినను జండాలురకుఁ జెల్లదగినది కాదు. సంస్కృ
తాంధ్రగ్రంథములయందు వాడఁబడినదియుఁ గాదు. వ్యవహారసిద్ధ
మును గాదు. ఇట్టివార్తల నుపేక్షించిన యెడలఁ గొంతకాలముగడచిన
పైన నీరివార్తలనే యాధారముచేసికొని మే మాదిమాంధ్రులమని
యు మీ రనంతరాంధ్రులనియుఁ బంచములు మనలఁ బ్రతిఘటింప
వచ్చునుగాన నాకుఁదోఁచినంతలో నిజముదెలుపనెంచి యీవ్యాస
మును వ్రాసితి. దేశహితాభిలాషులగు నోమిత్రులారా! మనసంఘ
ములో నిట్టిదురాచారములఁ బ్రవేశపెట్టితిరేని భారతవర్షము చండా
లప్రాయమై యకాలప్రళయము పొందునని యనవచ్చును. మీర
లిట్టిపనుల కొడిగట్టుకొనక వర్ణాశ్రమధర్మసంరక్షణపూర్వకముగనే
స్వరాజ్యప్రాప్తికై యత్నింతురుగాత. ఇట్టిసత్సంకల్పములనే "ధర్మ
సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" యను నాజ్ఞయొసంగిన
సర్వాంతర్యామియగు శ్రీకృష్ణుఁడు మీహృదయములలో నెలకొల్పు
నుగాత.

శ్రీ తిరుమల క్షేత్రము.

"ఈతిరుమల క్షేత్రము చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకాయందు రేణిగుంట జంక్షను సమీపమునను న్నది. ఈప్రదేశము మహాపవిత్రవంతమైన పుణ్యక్షేత్రమని భారతీయులెల్లరచే గొనియాడబడుచున్నది. కాశీవిశ్వనాథుని సందర్శించుటకు బోవునంతమంది భక్తులు తిరుపతి వెంకటేశ్వరు సందర్శింప బోవుచుందురు. వేలకువేలమంది యాత్రికులు పలుదిశలనుండి యనుదినము వచ్చుచునేయుందురు. బొంబయి గుజరాతు మున్నగు దూరదేశములనుండి గూడ భక్తులు గుంపులుగుంపులుగ వచ్చుచుందురు.

శేషాచల వేదాచల గరుడాచల, అంజనాచల, వృషభాచల నారాయణాచల, వేంకటాచల సప్తగిరి ప్రాకారాంతరాళమున వెలసిన శ్రీతిరుపతి వెంకటేశ్వరుండు భక్తులయొక్క తాలిమిని పరీక్షింపుచు వారినుచితరీతిని నాశీర్వదింపుచు నభీష్టములసిద్ధింప జేయుచుండును. మఱియు శ్రీవెంకటేశ్వరుండు శివకేశవుల యుగ్మరూపయంశల నైక్యపరిచి తదీయ సమ్మేళనమున నుద్భవించి "కలౌ వెంకటనాయకః" యనుటచే కలియుగమున కెల్ల ముఖ్య దేవతగా ప్రకాశింపుచుండుటచే శైవులకును వైష్ణవులకునుగూడ సమానముగ నారాధనీయుండై వెలసె. ఈయద్భుత సమన్వయముచే తనే భక్తులసంఖ్య యపరిమితముగానుండుట సంభవించె. అది యేమి చిత్రమోగాని శ్రీవెంకటేశ్వరుని హృదయకమలమునందు బ్రతిష్ఠింప జేసికొనిన నిశ్చలభక్తుడెట్టి దుర్బలుడైనను ఆదుర్గమమార్గము ననాయాసముగ దాటిపోగలుగును, కావుననే యెట్టిదుర్గమారణ్య నివాసియైనను వెంకటేశ్వరునెడ భక్తబృందము నిస్పృహజెందరు. మఱియు వెంకటేశ్వరుడు భక్తులపాలికల్పవృక్షమనియు, వెంకటేశ్వరుని ప్రార్థించిన నెట్టికార్యమైన సమకూరగలదనియు ప్రజలయందు ప్రబలవిశ్వాసము పాదుకొనియున్నది.

ఏనాడు ఎవ్వరీవెంకటేశ్వరస్వామివారి కాలయాది బాహ్యాడం

బరములనెల్ల నిర్మించి వస్తుసముదాయము చేకూర్చిరోగాని యిప్పుడు కోట్లకొలది ద్రవ్యము స్థిరచరరూపముల దేవస్థానమునకు చెందియున్నది వీనినుండి వత్సరమునకు వేలకొలదిగ నాదాయమువచ్చును. మఱియు విశ్వాసపూరితులగు భక్తులు ఆభరణరూపమునను ద్రవ్యరూపమునను సమర్పించునది దినమునకు వేయిరూప్యములకు తక్కువగాకుండును. ఇవి యన్నియు గాక అలంకృతుడై దివ్యమంగళ విగ్రహుడుగానున్న పుడును, అభిషేకము చరించునపుడును స్వామివారిని సందర్శించుటకు భక్తులొసంగవలసిన సుంకములగుపుకొనిన మఱికొన్ని వేలరూపా యలగును. ఇంకను ఉత్సాహవంతులగు ధనికులు అర్చనమొదలగు సేవలు జేయించి మిక్కుటముగ ద్రవ్యము సమర్పించుచుందురు. అన్ని యుగలసి మొత్తమునకు వేంకటేశ్వరస్వామివారికి కొన్నిలక్షలాదా యము లభించుననుటలో నతిశయోక్తిలేదు.

ఇంక వ్యయము విషయముచూచిన దేస్థానమందు యుద్యోగుల కగు జీతములును, అభిషే[illegible]కగు కొలది వ్యయమునుతప్ప మఱే మియు నంతగానున్నట్లు గానుపించదు. ఈరీతిగ ప్రతిసంవత్సరమునకు స్వామివారికి కొన్నిలక్షల నికరాదాయము తేలుచుండును. ఇది నం తయు గలసి మూలధనమంతకంతకు పెరిగిపోవుచున్నది.

ఈధనమంతయు దేవస్థానాధికారియగు మహంతు నధీనమందుం డెడిది. కాని యిటీవల నొకమహంతు దేవస్థానపక్షమున నొకఉన్నత పాఠశాలను స్థాపించెను. నీటికొళాయిలు పెట్టించెను. ఎటులైననేమి ప్రభుత్వమువారు తమస్వాధీనము చేసికొని మహంతుని యధికారము నామమాత్రముగా జేసిధనము తమహస్తగతము గావించుకొనిరి. బొక్క స[illegible]ధనమంతకంతకు పెరిగిపోవుచున్నది. ప్రయాణీకులకు సౌకర్యము లేమియు లేవు. విశేషధనము వ్యయపరచి పలుకష్టముల పడినగాని తిరుపతియాత్ర సాధ్యముగాకున్నది. పైతిరుపతియందొక్కరాత్రి నుండుట కొకగృహము నద్దెకు దీసికొనవలయును. ప్రయాణీకులకు భోజనసౌకర్యము లేమియును లేవు. స్వామివారికి నివేదింపబడిన ప్రసా

దము. విపరీతపుధరలకు విక్రయింపబడును. ఇట్టికష్టములెన్ని యోగ లవు. కాని నివారించువారెవ్వరు ?

స్వామివారిధనము తిరుపతి ధనాగారములో Treasury కొన్ని వేలవరకు మాత్రమే నిలువయుండును. మిగిలినదంతయు నెప్పటికప్పుడు చెన్నపురి ప్రభుత్వమువారి కోశాగారములకు బంపబడుచుండును. ఏదైనను వ్యయమునకు ధనము గావలసివచ్చినపుడు మహాంతుగారు తిరుపతిలోని ప్రభుత్వనియుక్తుడగు కోశాధికారికి వ్రాయవలెను. అతడిష్టమైన నీయవచ్చును. ఎక్కువకావలసినపుడు చెన్నపురియందలి కోశాధికారిగూడ సమ్మతింపవలయునట. ఇట్లందరియను మతులు పొందిగాని ధనము వినియోగించుటకు వీలులేదు. కాని యాదాయము మాత్రము దినదినము పెరిగిపోవుచుండును. గడచిన యుద్ధసమయమున ౧౫ లక్షల రూప్యములు ప్రభుత్వమువారు యుద్ధనిధికిగైకొనిరని తెలియుచున్నది.

ఈరీతిగ ప్రభుత్వమువారు స్వామివారి ధనమెల్ల తమస్వాధీన మందుంచుకొని యాత్రికుల సౌకర్యార్థమై వినియోగింపక కూడబెట్టుచుండుట యాలోచింప దగియున్నది. కావున భారతీయులెల్ల మేలుకొంచి యీవిషయమును గమనించి తగుప్రయత్నములు చేయవలయును. ఈగొప్ప నిక్షేపమును ప్రభుత్వమువారి హస్తగతముగాకుండ గాపాడుట సహాయనిరాకరణావలంబనుల ముఖ్యకర్తవ్యమైయున్నది. కొలదిదినములలో గాంధిమహాత్ముడు తిరుపతి సందర్శింప నున్నాడని తెలియుచున్నది.

ఆసమయమందైననే యాంధ్రనాయకులెల్ల మహాత్మునితో సంప్రతించి యీవిషయమున తగు నుపాయమును విచారించెదరని కోరుచున్నాము.

ఒకవేళ పడినఋణమున్నది మార్చుట సాధ్యము కాకున్నను ఇంక ముందైనను ప్రభుత్వమువారికి చేరకుండ ప్రజానాయకులచే పాలింప

బడుచుండు స్వరాజ్యనిధికి చెందునట్లు ప్రయత్నించ వలసియుండును. యాత్రికులకెల్ల స్థితిగతుల విశదపఱచి శ్రీతిరుపతి వేంకటేశ్వరుని సమ్ముఖమున తమ మ్రొక్కుబడిధనమును ప్రభుత్వమునకు చెందు డిబ్బెములో వేయక స్వరాజ్యనిధి డిబ్బెములో వేయునట్లు బోధించవలయును. ధర్మానురక్తుడును కలియుగమునకు ప్రధాన దైవమునగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రభుత్వము వారి హస్తములనుండి తనధనము కేవలము ధర్మమూర్తియగు గాంధిమహాత్ముని యాజ్ఞానువర్తులగు ప్రజానాయకులకు స్వాధీనమయ్యేనేని, కోపింపజాలడని మేము విశ్వసింపుచున్నాము

ప్రజలకుగూడ నీరహస్యము దెలిసిన స్వరాజ్యనిధికే తమ మ్రొక్కుబడిధనము నర్పించెదరుగాని తమ్మిదివరకే యమితములగు పన్నులతో బాధింపుచున్న ప్రభుత్వము వారి కోశాగారములకు ధనమును బంప నిచ్చగించరని నమ్మవచ్చును.

బ్రిటిషు ప్రభుత్వమువారైనను ప్రజాహితము కోరునెడల నిదివఱకు దుర్వినియోగము చేయబడుచున్నదని చెప్పి తమస్వాధీనమందుంచికొనిరిగాన నిపుడు ప్రజావిశ్వాసము సంపాదించిన నాయకోత్తములకాయధికారము సమర్పింపవలయునని తలంచుచున్నా"మను దేశాభిమాని యభిప్రాయములో మే మేకీభవించుచున్నవారము.

చీరాల కేసు

ఆంధ్రదేశమందలి యసహాయోద్యమావలంబులలో చీరాల గ్రామవాస్తవ్యు లగ్రేసరులన్న విషయము జగద్విదితము. వారికి మార్గప్రదర్శకుడై స్వకుటుంబముతోపాటు సంరక్షించుకొనుచు వచ్చినది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారనునదిగూడ నట్టిదే యైయున్నది. అవ్వారు గవర్నమెంటువారి యధీనములోనున్న మునిసిపాలిటీవారి కిండ్లపన్నుల నిచ్చుటకిష్టములేక తద్గ్రామమే వదలిపెట్టి కొంతదూరములోనున్న సిస్తుకట్టిన బంజెరుభూములలో పాకాలు వేసికొని వనవాసముం

జేయుచున్నవారు. అట్టిచో దరిద్రులకుఁ దద్వ్యయధనము తత్తత్స్థలం
బులనుండి తానార్జించుకొనివచ్చి యిచ్చుటకంటె గోపాలకృష్ణయ్య
గారి తత్కుటుంబిత్వమునుగూర్చి యేమివ్రాయవలెను. శ్రీరాముని
సీతాన్వేషణ రావణసంహారాదులలో నాంజనేయుఁడువలె మహా
త్ముని స్వరాజ్యసంపాదనోద్యమములో గోపాలకృష్ణయ్యగారు పనిసే
యుచున్నవారు. తదుపదిష్టమార్గసంచారులగు చీరాలజనులలోఁ బ్ర
కృతము కొంతమందిపైఁ బన్నులీయనందులకుఁ బ్రభుత్వమువా రొక
యభియోగము మోపి యందఱికిని బట్టుదలవారంట్లు పంపియుండిరి.
వారంట్లకుభయపడి పన్నులుచెల్లింతురను నుద్దేశముతోఁ గాఁబోలు
వారట్లుచేసిరికాని యద్రిధైర్యుఁడగు గోపాలకృష్ణయ్యగారి యధీనము
లోనున్న యవ్వార లింతకయుఁ జలింపక యన్యాయస్థానమునకు
నడచిరి. ఈనెల 8 వ తేదియైన విచారణదివసమున సగోపాలకృష్ణులై
చనుదెంచిన తజ్జనులను గుంటూరుపురవాసు లెదుర్కొని మహోత్స
వముతోడను దేవతాభజనముతోడను దీసికొనిపోవుటచే సహాయనిరా
కరణమందుఁగల వారిపట్టుదలను వ్యక్తీకరించుచున్నది. ఆన్యాయాధి
కారి విమర్శించి వారికి జరిమానావిధించెనుగాని వా రయ్యది చెల్లిం
పక జైలునకువెళ్ళుటకే సంసిద్ధులైరి. అయినను వారిని గారాగృహము
నకుఁ బంపక మరల సమనులుచేసి పిలిపించుకొందుమని పూచీకత్తుల
నైనను దీసికొనక వదలివేసిరి. ముద్దయిలు జైలునకుబోవుటకు సం
సిద్ధులమైయుంటిమని చెప్పుచున్నను విట్లువదలుటలోఁగల యుద్దేశ
మేమియో బోధపడకున్నది.

ఆదినము సాయంకాలమున నాచీరాలవాసుల నూరేగింపుఁ జేసి
గుంటూరులోఁ బెద్దసభ జేసిరి. అం దాంధ్రదేశనాయకాగ్రేసరులగు
కొండ వెంకటప్పయ్యగారును దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారును
ప్రస్తుత ప్రభుత్వవిధానములను బహుతీవ్రముగా ఖండించిరి. అపస్వ
రములేని తగుమాత్రపు రాగముతో నపశబ్దరహితముగ ననేకసంస్కృ

తశ్లోకములం జదివి యుపన్యాసమునందు చెప్పుచును ప్రస్తావోచితమైన బహువిషయముల వెల్లడించుచును అతిధైర్యస్థైర్యములతో నాధునికపరిపాలనపద్ధతుల విమర్శించుచు గోపాలకృష్ణయ్యగారు చెప్పినయుపన్యాసము వినినట్లు జను లెవ్వరియుపన్యాసమును వినరని తలంచెద. ఎంతప్రొద్దు పోయినను సభనుండి యింటికేగుదమను సంకల్పము జనించక పోగా నుపన్యాసము చాలించునేమోయని విచారమే సూచించినటులకంటె శ్రోతల కయ్యుపన్యాసమందుగల్గిన యభిరుచివర్ణింపజాలను. రెండు మూడుదినములు వీరియుపన్యాసము విన్నచో జనులుద్రేకపూరితులై వారితోపాటు దేశసేవకు బయలుదేరుదురని నా నమ్మకము.

వందేమాతరం

స్వరాజ్యరథోత్సవము.

(బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు)

[పైపేరుతో ముందు వెలువడనున్న గ్రంథమునందలి కొన్నిమాదిరిపద్యములు]

మ॥ జతనంబై యరుదెంచుచున్నది స్వరాజ్యస్యందనం బెక్కి భా
రతధాత్రీశ్వరి, విశ్వమోహిని, జగద్విఘూర్ణ ధ్వజయా
ప్రతిధ్వానోరు ఘుమంఘుమాయితదిశాభ్రస్ఫూర్తిచే, మాలిసం
యుతహస్తాంబుజులై, భజింపుటకు రండో భారతీయప్రజల్!

శా॥ దాటెన్ నాగపురీముఖ ప్రబలరథ్యావాటికల్ గ్రామసం
ఘాటంబుం దరిజేరెఁ దేశ, విజయాంకస్ఫోరకంబైన ఘం
టాటంకారము మ్రోగుచున్నయది, చాటంబల్లదే కేతనం
బాటోపించె, రథాగ్రసీమఁ జనుదెం డాంధ్రావనీ బాంధవుల్!

శా॥ దాదాగోఖుల లోకమాన్యులమరత్వంబందియున్ బాంధవ
ప్రాదుర్భావముతో నభంబున విమానారూఢులై, విశ్వధా
త్రీదేవిం దరిసించి, నించిరతిభక్తిం దివ్యగంగాంబువుం
బాదార్ఘ్యంబునొసంగి, నందనవనీమందారపుందామముల్॥

సీ॥ ఎండఁగి తింగాక నెటఁజరించితటంచు ననోన్యసంచార మడుగువారు
సంచారములలోని మంచిచెడ్డలనెల్ల మిక్కిలి విచారించి నగెడివారు
ధర్మశాస్త్రస్థ తత్త్వవిషయంబులఁ గుఱిచి వివాదంబు జరుపువారు
వృద్ధజనవ్రజవృతసభం గూర్చుండి యడవు పురాణము ల్చదువువారు
స్మృతులఁ గల సందియంబులం దెలియఁగోరి యరిగి విద్వజ్జనంబుల నడుగువారు
నైనయాబ్రాహ్మణులఁ జూచి మానినిని నబ్బెసక మెసఁగఁ గేలు మోడ్చి యిట్టులనియె,
ఆ॥ "యాదృశబుద్ధి పుట్టె నో శుంభినీదైవతంబులార! వినుఁడు దానితెఱఁగు,
గట్టువిల్తునను గట్టింపఁదలఁచితి దేవకార్యంబుకొఱకు తీర్థముగను. ౪౮౬
శా॥ మాపుండరీకాక్షి యుక్తమైనస్థల మో క్షోణీసురుల్! మీరునా
కీపుణ్యంబును గట్టుకొందు గిరిజాధీశుం బ్రతిష్ఠింతును
దాపద్బాంధవుఁ డాత్మఁ దంబిఱుకుఁ బుష్పాదుల్ సమర్పింతు మ
ద్రేపున్ మాపును బూజసేయుదను పూర్తిం జెంది నిష్ఠాత్ములై" ౪౮౭
వ॥ అనియిట్లెఱుంగున ననేకపర్యాయమ్ము లత్యంతదీనుండై యడిగినను ౪౮౮
కం॥ వారియొక కచ్యుతమున క్కెల్లరుఁ బ్రాగ్భాత్మకార్యులగ్నులగుటను న
త్తఱి నగ్గలపుక్రుధ నందఱికిని వివశచ్చురీతి నతఁడిట్లనియెన్, ౪౮౯
కం। "ధనమును విద్యయు సత్కులజననము గర్వాంధులైనవారికి మదసం
జనకంబులగును, సవివేకులకు దమజనకము లగును జగమున నరయన్, ౪౯౦
కం॥ ఆమూఢులు మీరెడ సద్దామమదప్రోత్సాహకములు, వీడేతువునన్
మీమాదిరి విపరీతుల మీమీవంశములఁ బుట్టి మెలఁగెడ రింకన్, ౪౯౧
కం॥ సతతంబీపురిఁ దండ్రులె సుతులయెడను స్నేహమొదలి [illegible] త్రిదర్ధ్రిం
కితరులగు జ్ఞాతిబంధుల స్థితి నింగుఱియుంచి చేయుదెవ్వఁగ వలయు నిఁకన్" ౪౯౨
కం॥ అనయీగతి శపియించెను మునివర్యుఁడు బ్రాహ్మణోత్తములు సందఱఁదా?
మును పే దుర్వాసుం డాతని నవమానించిరట్టు లత్యుగ్రపాటున్, ౪౯౩
ఉ॥ శాపమొసంగియిట్లు మునిచంద్రుఁడు దచ్చటినుండియేగ నా
బాపలలో సుశీలుఁడనుపండితుఁ డాగమవేది వృద్ధుఁడో
తాపస! యిందుఁ గుండుమని తత్క్షణ మాతనిఁ గూడఁబోయి యా
కోపముఁదీఱఁ బాదములకుం బ్రణమిల్లి సభక్తి నిట్లనెన్, ౪౯౪
ఆ॥ "మానుకీనమైన మనవిని విని క్షమింపంగవలయు నార్య! బ్రాహ్మణులను,
జనువుచుండిరిచట స్వాధ్యాయమును వీఁగ లదియు కలను మాటలాడమికిని, ౪౯౫

కం॥ ఉచ్చైర్ఘోషముతో వేదోచ్చారణ సేయుచుండ నోరుల మృదూక్తుల్
చొచ్చునొకో శ్రవణంబుల సచ్చరితా! యిట్లునీవు శాపమునీయన్, ౯౬

కం॥ మిగిలిన కార్యంబునకై పగవంబనియేమియింక వాచంయమి! యా
భగవంతుండగు శివునకుఁ దగునాలయమును రచింపు స్థలమిచ్చెదనే" ౯౭

కం॥ అనియిట్లు పలుకుటయును నమ్ముని దుర్వాసుండు భరితమోదుండై యా
తనికి మహీదానంబున కనువగు మంగళములొసఁగి యటుతరువాతన్ ౯౮

కం॥ ఆమహీదేవుఁడు చూపిన భూమిం గట్టించెఁ జాలఁ బొడువుగ గుడియొం,
డామీఁద సకలమునువిని యామహీసురులందఱును దురాగ్రహవశులై ౯౯

వ॥ సుశీలుంగనుంగొని "నమ్ము శాపగ్రస్తులం జేసిన యమ్మహాపాపికి శివాలయ నిర్మాణార్థమై స్థలం బొసంగితివి కావున నిన్ను బహిష్కరించితిమి, మీవు సుశీలుండవై నను నిది మొదలు దుశ్శీలుండను పేరం బిలువంబడియెదు, దోసకారియగు నీతాపసుం డు కట్టించు శివాలయంబు నూతెండ్లకైనను బూర్తిగాకయుండెడు, లోకంబునఁ గీర్తిమంతులఁ గీర్తించుటగలదు కాని కుచ్ఛితులగు నిట్టివారిం గన్నవారికిని గీర్తి సున్నయయ్యెడు, నీశివాలయంబును నీతోడపాటుగా దుశ్శీలసంజ్ఞంబై పూర్తింజెందక నామమాత్రావశిష్టంబైయుండు, మావంశస్థులనందఱును బరస్పరస్నేహవినిర్ముక్తులుగను మదత్రయపరివృతులుగను శపించినకతంబున నిప్పాపాత్ముం డెంతతపించినను నది సంతుష్టయంబొందుచుండెడు" నని వక్కాణించి కోపసంరక్తలోచనులగు నాబ్రాహ్మణులు దుశ్శీలుం బరిత్యజించి స్వపురప్రవిష్టులగుటయు నాదుశ్శీలుండును దొల్లి దేవశర్మవిధంబునఁ బురబాహ్యంబున గృహంబునిర్మించుకొనియుండె, నతనియన్వయంబునఁబుట్టినవారును బురవాసులచే సర్వకార్యంబులయందును బహిష్కరింపఁబడియుండుచుండి, రట్లు లాద్విజాతులు ప్రతిశాపంబిచ్చియేగుటయు దుర్వాసుండు కోపఘూర్ణితలోచనుండగుచు దుశ్శీలుంజూచి యిట్లనియె, ౧౦౦

తే॥ నేనివథర్వణమంత్రంబు లెల్ల సిద్ధిచేసికొనియుంటి, నయ్యవి శీఘ్రముగను
శత్రుసంహారమొనరింప శక్తము, లటుగానఁ దద్వేదమంత్రపరీక్షార్తినుండి. ౧౦౧

వ॥ పశుపక్షియుతంబగు నీపురంబంతయుం బాడొనరింతు" నని యిట్లుపలుకుటయు దుశ్శీలుండిట్లనియె, ౧౦౨

తే॥ తగదుబ్రాహ్మణవిషయమైదారుణంపుఁబనియొనర్పుటయందులోకబ్రాహ్మణునకుఁ
దిట్టినం గొట్టినను భూమిదేవనివహ మర్చనీయము స్వర్గాభిలాషులకును, ౧౦౩

కం॥ నిర్జించి బ్రాహ్మణుల యశమార్జింపఁగవలయుననుచు యత్నించెడి యా
దుర్జనుఁడు సంతతంబును భర్జితుఁడగు రౌరవాది బహునరకములన్, ౫౦౪
కం॥ సురలోకంబున నెవ్వఁడు స్థిరవాసము సేయుటకును జింతించెడు న
న్నరుఁడు ధరాసురవర్యులు జరిపెడి యవమానములను సైపఁగవలయున్, ౫౦౫
తే॥ ఈద్విజన్ముల క్షేత్రమందే వసించి మంత్రసిద్ధినిబడసితి మఱియు నీవు,
తద్వినాశంబు నిఁక నేవిధమునఁ జేసెనో యొకింతుక యోజింపు మో మునీంద్ర!
ఆ॥ బ్రహ్మహత్యఁ జేసి భగ్నవ్రతుండయి కనక మనుహరించి కల్లు ద్రావి
శుద్ధుఁడగు నరుండు క్షోణిఁ బ్రాయశ్చిత్తమునఁ, గృతఘ్నుఁ డట్లు కనఁడు శుద్ధి,
తే॥ కాన నీక్షేత్రమందునఁ గాఁపురంబు చేయువారలయెడఁ గిన్కఁ జెందఁదగదు,
నాపయిననుగ్రహించి యో తాపసేంద్ర! యెనయు మోరిమి, యటువంటి దెడియుఁ గాదు"

వ॥ అని యిట్లు ప్రార్థించుటయు నమ్ముని యందుల కురరీకరించి శాపంబొనరిం
చుచు నాక్షేత్రంబునన చిరకాలంబు వసియించి దేవతలకైనను బొందశక్యము గాని సిద్ధిం
బొందె, దుశ్శీలాఖ్యంబగు తచ్ఛివాలయంబును లోకంబునఁ బేరువడసి దర్శనమాత్రంబున
నరులపాపంబుల్లం బోఁదోలుచుండెఁ, దన్మధ్యగతంబగు లింగంబును శుక్లాష్టమీదివసం
బున వీక్షించి ధ్యానించిన నరుండు నరకంబును వీక్షింపకుండెడు, మఱియును ౫౦౯

ధుంధుమారేశ్వర మాహాత్మ్యము

ఆ॥ అంద ధుంధుమారుఁడను భూమిపాలుండు రక్తిచయముతోడ రాణ నొక్క
యాలయంబుగట్టి యందున శివలింగమును బ్రతిష్ఠచేసి ముక్తుడయ్యె, ౫౧౦
కం॥ అట దద్ధరణీకాంతుఁడు కుటజంబొక్క డేరుపఱచి ఘోరతపం బ
చ్చటఁ జేసెఁ దన్మహత్త్వము నిటలాక్షుఁడు లింగమందు నిచ్చలు నిలుపన్, ౫౧౧
ఆ॥ తచ్ఛివాలయంబు దాపునఁ ద్రవ్వింపఁబడియె నొక్క దిగుడుబావి యదియ,
స్వచ్ఛసలిలపూర్ణమై యది శోభించు మేటితీర్థములను సాటిగొనుచు, ౫౧౨
ఆ॥ అచట జలకమాడి యాధుంధుమారేశుఁ బూజచేయఁగలుగు పుణ్యమతులు
కాంచ రెన్నటికిని గాలుని పురిలోని దుర్గమంబులైన దుర్గతులను" ౫౧౩
కం॥ అనియిట్లు వచించుటయును మునులకు సిగిరి "ధుంధుమారభూవల్లభుఁ డే
జననంబునఁ బొడమెన్నుదద్ధనుఁ డెప్పుడు తపమొనర్చెఁ దత్సలి"యనుచున్, ౫౧౪
శా॥ సూతుండిట్లనునంత నమ్మునులతో "సూర్యాన్వయంబందు సం
భూతుం డాబృహదశ్వుఁ, డిక్ష్వాకులయాఖ్యుం డమ్మహీజానికిన్

జాతుండై మరుజాంగలంబునను రక్షశ్రేష్ఠుఁడౌ ధుంధు ని
ర్ఘృతిఁ దున్రించుట ధుంధుమారుఁడను మార్పొందె నిద్ధాత్ముఁడై, ౧౧౫

క॥ ఆతఁడు వార్ధక్యంబునఁ బూతచమత్కారపురికిఁ బుత్తెంచి యచటన్
ఖ్యాతంబగు తపమొనరిచి భూతేశుం బూజసేసెఁ బుష్పాంజలులన్, ౧౧౬

వ॥ అత్యున్నతంబగు నాలయంబొండు గట్టించి యందు శివలింగప్రతిష్ఠ గావించి
యట్లు పూజించుటయు మహాదేవుండు వృషభారూఢుండై గౌరీసహితంబుగఁ బ్రత్య
క్షంబయి ౧౧౭

క॥ "వరములొసంగెదఁ గోరుము నరనాయక! యన్నియేని" నా నతఁ డో హర!
పురహర! యీలింగంబున నిరతంబును నుండవలయు నీ"వనియనియెన్, ౧౧౮

వ॥ అనియిట్లువిన్నవించుకొనుటయు నమ్మహేశ్వరుండు ౧౧౯

తే॥ చైత్రశుక్లచతుర్దశి జనవరేణ్య! యుమనుగూడి సదాయిందు నుందు నేను,
ఇచటినడబావి నీరాడి యెవ్వఁడున్నఁ బూజితుం జేయు వాఁడు సుత్పూరివసించు',

ఆ॥ అనుచునిట్లుపల్కి యంబికాపతి యదృశ్యమునొందుటయును క్ష్మావిభుండు
తత్స్థలంబునందు తపమాచరించుచు నుండియుండి మోక్షమొందెఁ దుదను, ౧౨౦

—యయాతీశ్వరమాహాత్మ్యము.—

వ॥ ఆ ధుంధుమారేశ్వరున కుదగ్భాగంబున యయాతిమహీపతిచేతను నాతని
నాతులగు దేవయానాశర్మిష్ఠలచేతను బ్రతిష్ఠింపఁబడి సర్వకామఫలదంబులగు లింగం
బులు నలరారెడు, నయ్యయాతి యఖిలభోగంబులు ననుభవించి తృప్తుండై యుప్పుడు
కుమారునకు రాజ్యంబును యౌవనంబును నప్పగించి యతనిశరీరంబునుండి ముసలితన
బుం గైకొని మార్కండేయుని దర్శించి "సకలతీర్థంబులలోనను సకలక్షేత్రంబులలో
నను బ్రధానంబును బవిత్రంబును నగునది యెయ్యది"యని ప్రశ్నించుటయు నమ్ముని
వర్యుం డిట్లనియె, ౧౨౨

తే॥ క్షేత్రములనెల్ల ముఖ్యమై చెలఁగుచుండు శ్రీచమత్కారపురవరక్షేత్ర మిపుడు,
దేవనదియున్న గానెల్లతీర్థములును దానసేయుండ నీక నేమితక్క నచట ౧౨౩

చం॥ స్వయముగవచ్చియుండురట శంకరుఁదొట్టి సమస్తదేవతల్
నియమముతోడ నొండుకడ నిల్చి యొకబ్దముచేయ సిద్ధియౌ
నయ మట నొక్కనాఁటికగణంబున సిద్ధినిబొందుఁ గాన నో
నయవిద! వేగనేగుము ఘనంబుగఁ జేయుము తపంబు నచ్చటన్, ౧౨౪

కం॥ తత్తపము పేర్మి యుష్మచ్చిత్తముఖం దలఁచుకొనిన శ్రేష్ఠపదంబుల్
చొత్తువు యయాతిభూవరసత్తమ! నీకూర్చునట్టి చానంతోడన్, ౫౨౫
తే॥ బండయొక్కటి యేఁబదిరెండుమూళ్ళ *దచట వైవంగఁబడియె సు స్నజునిచేత,
నవ్వహంబు సనంతాపరాశి కూర్చుచుండి సత్కర్మములఁదీర్చుచుండుటకయి'' ౫౨౬
కం॥ అనవిని నహుషాపత్యము చనితుఁజమత్కారపురికి సహభార్యుండై,
చని శివలింగస్థాపన మొనరిచి యత్యంతభక్తియుక్తిని గొలిచెన్, ౫౨౭
ఉ॥ అంతటఁ దత్ప్రభావమున నంగనలుం జనుదేర వెంటని
శ్చింత విమానమెక్కి తను జేరి నుతింపఁగఁ జారణౌఘము
త్యంతముఁ బాడ గిన్నరులు సద్దతిజాహితసంచయంబుతో
నెంతయు స్పర్ధమానుఁడయి యేగె దివంబున కర్కసుప్రభన్'' ౫౨౮

—— చిత్రశిలామాహాత్మ్యము ——

కం॥ అనిసవిని ఋషిశ్రేష్ఠులో యనఘ! మహాశిలను బూర్వమజుఁ డిచ్చట నె
ప్పనికై స్థాపనఁజేసెనొ వినవేడుక యయ్యెఁ జెప్పవే'' యని యనుడున్ ౫౨౯
ఉ॥ సూతుఁడు తన్ముఖాబ్జముల జూడ్కినిడుచ్చి మునీంద్రులార! సం
ప్రీతివచింతు మీరు ననుఁ బృచ్ఛయొనర్చిన దానికింపుగా
ధాత స్వకీయలోకమునఁ దా వసియించుచునుండి యొక్కచోఁ
జేతము తీర్థయాత్రయెడఁ జేరుటయుం దనలోన నిట్లనున్. ౫౩౦
తే॥ ''ఒక్క నా పేరఁదక్క నా తక్కుదైవతముల పేరటఁ దీర్థము ధాత్రిఁ గలవు,
కాన నా పేరఁగూడ నొక్క పృథుతీర్థముండఁజేసెద నిదిమొదలుర్వి నేను, ౫౩౧
తే॥ మూడువేళల భూలోకమునకుఁబోయి సాంధ్యకృత్యంబు లేనాఁడు జరుపుకొందు,
పటు శుభావహమైనట్టి యన్యధర్మకర్మములఁగూడఁ జేతు నాకడన నేను, ౫౩౨
కం॥ ముక్కంటిమొదలుగాఁగల తక్కటిదేవతలుగూడ దజ్జగమునకే
యొకకాలంబును బోవుచుఁ జక్కఁగ నెఱవేర్చుకొందురి సత్కర్మములన్, ౫౩౩
తే॥ లేదు సత్కర్మములఁజేయ లేశమేని దివమునం దధికారంబు దేవతలకు,
నచటఁ దత్కర్మఫలములఁ ననుభవింపవలసినదె కాని చేయంగ వలనుపడదు, ౫౩౪
కం॥ కావున నీశిలఁ బుడమికిఁ బోవిడుతుఁ ద్రిసంధ్యలందుఁ బోవుచు సరిగన్
యావదనుష్ఠానంబుల సావధిఁ జేసికొనుచుండ నఖిలనిలింపుల్'' ౫౩౫

కం॥ ఏవంవిధముగ ననుఁగొని యావిధి విస్తీర్ణతమము నాసనయోగ్యం
బై వెలయునట్టి యుపలను గావలయునటంచు విడిచె క్ష్మాస్థలిఁ బడఁగన్, ౫౩౬

వ॥ అట్లువిడుచుటయు సర్వరత్నమయంబగు నప్పెనుఱాయి సర్వక్షేత్రమహోదయంబగు చమత్కారపురక్షేత్రంబునంబడియె, నంతఁ బితామహుం డుర్వీతలంబున కవతరించి సర్వతీర్థసమన్వితంబగు నాక్షేత్రంబుం బ్రవేశించి పవిత్రప్రదేశంబునంబడియున్న బండందిలకించి యానందపరవశుండై ౫౩౭

తే॥ "అహహా! నావంటిధన్యుఁ డెందైనఁగలఁడె, యఖిలతీర్థమయంబగునట్టి క్షేత్ర
మందుఁ బడినది నేవైచినట్టిబండ," యనుచునుప్పొంగి యగ్గలం బాత్మలోన, ౫౩౮

చం॥ సలిలములేక సత్క్రియలు సాగమి నచ్ఛజలప్రపూర్ణమై
చెలఁగుహ్రదంబునొక్కటి రచింపఁగ నెంచి సరస్వతీనదిన్
దలఁచుడు మానవాధములఁదాఁకుట కిష్టములేనిదై రసా
తలమునఁ బాఱుచున్న యది ధాత్రిఁ బగుల్చుచువచ్చి తచ్ఛిలన్ ౫౩౯

ఉ॥ నిర్మలమైనయట్టి తననీటను క్షాళనఁజేసి యంతయున్
భర్మమయాఖిలాభరణభాసుర విగ్రహయౌచు "దేవ! నన్
గూర్మిఁ దలంపనుండినపని ల్సెలవిమ్మని భక్తిఁ బల్కు స
త్కర్మపరాయణుండయిన తచ్చతురాననుఁ డాపె కిట్లనున్, ౫౪౦

కం॥ భవదీయంబగుజలముల సవిధినొనర్పంగ నేఁ ద్రిసంధ్యావిధులన్
నివసింపవలయు నీశిలసవిధంబునయందునీవు సతతము పుత్రీ! ౫౪౧

తే॥ అట్లు నీనిరముల నాఁడునట్టిహోమ సురనరాలభ్యసిద్ధిని బొరయఁగల్గ, ర
టంచుఁబలుక సరస్వతి యబ్జయోని కెంతయునుభక్తి గేల్మోడ్చి యిట్లులనియె,

తే॥ "ఏను గన్నియఁ,బాతాళ మిరవుగొను మానుషస్పర్శశంకమై మహీతలమున
కరుగుదేరంగ మది భీతిఁనందుచుంటి, శ్రీమదాజ్ఞయు నన్యథా చేయఁదగదు,

తే॥ ఇద్దియంతయు యోజించి యెద్దినీకు యుక్తమనితోఁప నటుచేయుమో" విరించి!
యనివచించుటయును జతురాననుండుపట్టిఁ బొడఁగాంచి మతియుఁదా నిట్టులనియె,

ఆ॥ "ఎట్టిమానవుననుఁ నేని యగమ్యమౌ పెనుహ్రదంబునొకటి తనయ! యిపుడ
యీప్రదేశమునను నేఁ గల్పనము సేతు నీనిమిత్తముగను నిశ్చయముగ, ౫౪౫

కం॥ అమ్మడుగులోననుండుము సుమ్మతితో" ననుచునిట్లు సరసిజభవుఁ డ
ర్హమ్మగు నొకపెద్దహ్రదము రయమ్మున నటఁ ద్రవ్వుటయును నన్నది యంతన్ ౫౪౬

కం॥ దాన నివాసముసేయంబూనుదు నిజవిమవిదగ్ధభూప్రజమగు నుం
భీనసగణముం గనుగొని యానళినజుఁ డవిధమున నాజ్ఞాపించెన్, ౫౪౭

చం॥ "మనుజు లొకప్డుగూడఁ గృతమజ్జనకృత్యులు గాకయుండున
ట్లనవరతంబు నిమ్మడుగునందు వసింపుఁడు సాములార! మీ"
రనియిటు లాజ్ఞ యిచ్చి యజుఁ డప్పటఁ జిత్రశిలన్ సరస్వతీ
ధుని నెలకొల్పి సంతసముతోఁ జనియెన్ నిజలోక మొయ్యనన్, ౫౪౮

వ॥ అంత ౫౪౯

కం॥ విమవిద్యానిధి మంకణఋషివరుఁ డెందందుఁ దిరిగి యీ క్షేత్రమునన్
విషధరసంరక్షితమును ఝషముఖజలజంతునికరసంబాధితమున్

తే॥ అయినయట్టిమడుగునందున దిగుటయుఁ జుట్టుకొనియె దందశూకగణము
బద్ధుఁడయ్యెనతఁడు పన్నగంబులఁబట్టి నిర్విషములఁజేసి గర్వముడిపె,

చం॥ మఱియును దన్మహాఋషి కృతమజ్జనుఁడై పితృతర్పణంబులన్
జరిపి జలంబునుండి కడుసంతసమొప్పగఁ నిర్గమించి యో
ధరణిసురేంద్రులార! యొకదర్భగ్రహించుచుఁ దత్కరాగ్ర మ
చ్చెరువునగూర్చుచున్ రయమున చీలుపఁగాబడె నేమిచెప్పుదున్, ౫౫౦

తే॥ అంత నగ్గాయమునునుండి యగ్గలముగ శాకరసమూఱుటయుఁ జూచి ఝమ్మనుచుండు
సిద్ధుఁడైతినటంచుఁ దచ్చిత్రశిలను నిలిచి సలుపంగఁదొడగెను నృత్య మెలమి

ఆ॥ అమ్మునీశుఁ డాటయాడుకొలందిని నాడెఁ దానుగూడ నఖిలజగము,
మఱియువినుఁడు తచ్చమత్కారపురమెల్ల బహువిధంబులుగను భగ్నమయ్యె,

కం॥ మడిసిరి బ్రాహ్మణవర్యులు, పడియెం బ్రాసాదములును బహుసంఖ్యము, ల
వ్వడువున హాహాకారము కడువినఁబడె నేస్థలమ్ముఁ గనుగొనఁజనినన్, ౫౫౧

తే॥ అంత వేలుపులెల్లరు నతనివృత్తి మీఱుటముచేసి వారింపనెంచి దాని
వృషభవాహునుచెంతకు వేగనరిగి యొరఁగి యంజలిఘటియించి యిట్టులనిరి,

ఆ॥ "తాండవించునట్టి తన్మునిచేయుంగఁ దాండవించె నీయఖండజగము,
కాన నెట్టులేని దీని నిషేధింపవలయు నీవ యొరులవశముగాదు" ౫౫౨

చం॥ అనియిటువిన్నవించుటయు నక్కఱకంఠుఁడు బ్రాహ్మణాకృతిన్
జనియతఁడున్నతావునకు "సంయమి! యేటికి నాటయాడెదీ
యనువునఁ జెప్పు"మన్న నతఁ డాశశిమౌళికి నాత్మహస్తమె
య్యనఁ బయికెత్తిచూపె స్రవదద్భుతశాకరసప్రశస్తమున్, ౫౫౩

వ॥ అట్లు చూచి ౫౫౯

ఆ॥ "రుధిరమనుము మేనఁ, గూర్చమియ్యెఁ, దట్లు కాఁగ నైతె శాకరసము కరమునుండి,
కాన సిద్ధుఁడైతి నేనని యానందవశత నిట్టులాడ నంసివచ్చె" ౫౬౦

వ॥ అని యిట్లు వక్కాణించుచుండఁగ నరపది మూఁపుల వేలు సొంతాంగుష్ఠాగ్రంబుచే సంగుష్ఠాగ్రంబునఁ దాడనంబొనరించినఁ దత్క్షణంబ యా వ్రేలినుండి హిమస్ఫటిక సన్నిభంబైన భస్మంబు వెడలించి మహాశ్చర్యంబు గలిగించె నంత నా భూసురుం బొడగాంచి యుమాకాంతుం డిట్లనియె, ౫౬౧

తే॥ "వ్రేలితోడను బొడిచిన వ్రేలిపైనఁ గొట్టి నుదయించె భస్మంబిదెట్టులయ్యె!
నేను నీమాది నాటాడ నేర్వనైతిఁ దెయ్యితకతకయంచు సుధీవరేణ్య! ౫౬౨

చం॥ విరమణ సేయుము మంకణద్విజ! వేదురున్ వ్యయమునుండి నీవు భూ
సురుఁడయి యెట్టియెట్టులను జొచ్చి చరించినవాని యొట్టి యా
దురితపముల్ నశించు"నని ధూర్జటి పల్కుడు సిగ్గునొంది తా
విరమితలాస్యుఁడై చుఁ బృథివీవిబుధుండు తదంఘ్రిపద్మముల్ ౫౬౩

ఆ॥ ఫాలతలము సోఁక బహువారములు మ్రొక్కి మానికన్న మిన్న నమ్యఁగాఁగఁ
దలఁపఁగాన నాదు తపము వ్యర్థముగాని చొప్పు సంగ్రహింపనగు మహాత్మ! " ౫౬౪

వ॥ అని ప్రార్థించుచుండ నమ్మహాదేవుం డిట్లనియె, ౫౬౫

ఆ॥ "తావకీనమైన తపము నాదయ చేర్మిఁ బెంపునొందుఁగాక పృథివిదేవ!
యీ ప్రదేశమునన యేనును నీతోడ సర్వదావసింతు సమ్మదమున, ౫౬౬

శా॥ ఆనందాంబుధి నోలలాడుచును నన్నర్థించితీవందుచే
నానందేశ్వరుఁడంచు ఖ్యాతుఁడయి యిందానాసముం జేసెదన్,
సానందంబుగఁ జేయఁగా బడిన నాట్యంబే నిదానంబుగా
నానందాఖ్యఁ జెలంగు నీపురి యిందా నాచంద్రతారార్కమున్" ౫౬౭

చం॥ అని సెలవిచ్చి శూలి రజతాద్రికి నేగుడు మంకణాఖ్య త
న్మునివరుఁ దందయుండెఁ దపముం బొనరించుచు, నంతఁ బన్నగా
శనములు తన్మహీసురుని సన్నిధిఁ జేరి నమస్కరించి యి
ట్లనియె "మహాత్మ నిర్విషములైతిమి నీ విషవిద్య పెంపునన్ ౫౬౮

ఆ॥ కాన మాకు మరల గరళంబు గలుగ నట్లీవ [illegible] మునీంద్ర"
యని వచించుటయును నాతాపసుఁడు వాని నీక్షణంబొనర్చి యిట్లనియె,

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగీరుదారుగారు, నవాబుపేట.

3 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

---:o:---

ఈ నెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

౧ ఎల్లేపెద్ది సాంబశివశాస్త్రిగారు-జిల్లాకోర్టువకీలు-గుంటూరు

౨ మైలవరం కృష్ణమూర్తిగారు-కంట్రాక్టరు-ఏలూరు

3 భువనగిరి కోదండపాణిగారు-సబ్రిజిష్ట్రారు-సత్తెనపల్లి

౪ వేలమూరి వెంకటసుబ్బారావుగారు-డిస్ట్రిక్టు మున్సిఫ్ ఆస్కా

౫ హేమాద్రి వెంకటప్పయ్యగారు-కంట్రాక్టరు ఏజెంటు-బెజవాడ

౬ కే. పద్మనాభయ్య గారు-తరిగొప్పుల

౭ కొండాభోగి భూమణరావుగారు-చినకొండ్రుపాడు.

౮ బొడ్డపాటి వెంకటప్పయ్యగారు-వకీలు, బెజవాడ.

౯ పెద్దిభట్ల కృష్ణమూర్తిగారు-కలెక్టరాఫీసు, గుంటూరు.

౧౦ ఆర్. శంకరసుబ్బయ్యగారు-బి.ఏ., ఎల్.టి., మదరాసు.

౧౧ పిల్లలమఱ్ఱి రామమూర్తిగారు-గుంటూరు.

౧౨ పంచాగ్నుల సుబ్రహ్మణ్యముగారు-చావలి.

అభినవసరస్వతి

పత్రికాధిపతి :—జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇదియొక మాసపత్రిక, ఇందు ప్రాచీన నవీనాంధ్ర ప్రబంధములును, నాటకములును, విమర్శనములును, విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును ప్రకటింపఁబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలిక వ్యాసములవలనఁగలుగు నానందముగాక చందాదారులకు సం॥కు 2-3 అపూర్వగ్రంథము లలనడును. చందా సం। 1కి రు 3-0-0

మా కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	అళ్లయాచార్యవిజయము	...	...	0	4	0
2	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	...	0	4	0
4	కంసవధ నాటకము	...	...	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		...	0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	...	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]		...	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		...	0	3	0
9	విగ్రహారాధనఖండనఖండనము	...	...	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]		...	0	4	0
11	సంగదోషము	...	...	0	3	0
12	వీరభాగవతము [ముదిగొండ వీరభద్రకవి]		...	1	4	0
13	పుళిందావివాహము [పత్రికాధిపతి]		...	0	4	0
14	గురిగింజ, వత్సలనీతిశతకము	...	...	0	2	0
15	శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి]		...	0	4	0
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి]		...	0	4	0
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము]		...	0	3	0
18	పశ్యాంపశ్యాం	,,	...	0	2	0
19	పశ్యశబ్దవిచారము	,,	...	0	2	0
20	పురశ్చరణము	,,	...	0	2	0
21	శంతనురాజచరిత్ర	...	...	0	14	0
22	రజస్వలావివాహఖండనము	...	...	0	8	0
23	వర్ణవ్యవస్థ	...	...	0	4	0
24	స్వర్ణకారవ్యవహారము	...	...	1	8	0
25	శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము	...	...	0	10	0
26	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	...	0	1	0
27	సూతసంహిత-ఆంధ్రము	...	...	2	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,

గుంటూరు.